# రోమీయులకు

## పత్రిక

Telugu Bible Download

www.telugubible.wordpress.com

అపొస్తలుడైనపౌలు

# రోమీయులకు వ్రాసిన పత్రిక

1 యేసు క్రీస్తు[1] దాసుడును, అపొస్తలుడుగా నుండు
2 – టకు పిలువబడినవాడును,। దేవుని సువార్తనిమిత్తము
7 ప్రత్యేకింపబడినవాడునైన పౌలు రోమాలో ఉన్న దేవుని
ప్రియులకందరికి అనగా పరిశుద్ధులుగా ఉండుటకు
పిలువబడినవారికందరికి (శుభమని చెప్పి) వ్రాయు
నది. మన తండ్రియైన దేవునినుండియు, ప్రభువైన
యేసు క్రీస్తునుండియు, కృపాసమాధానములు మీకు
కలుగు గాక, దేవుడు తన కుమారుడును మన ప్రభువు
నైన యేసుక్రీస్తు విషయమైన ఆ సువార్తను పరిశుద్ధ
లేఖనములయందు తన ప్రవక్తలద్వారా ముందు
వాగ్దానము చేసెను. యేసుక్రీస్తు, శరీరమునుబట్టి
దావీదు సంతానముగాను, మృతులలోనుండి పునరుత్థా
నుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమా
రుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను. ఈయన
నామము నిమిత్తము సమస్త జనులు విశ్వాసమునకు
విధేయులగునట్లు ఈయనద్వారా మేము కృపను
అపొస్తలత్వమును పొందితిమి. మీరును వారిలో
ఉన్నవారై యేసుక్రీస్తువారుగా ఉండుటకు పిలువబడి
యున్నారు.
8 మీ విశ్వాసము సర్వలోకమున ప్రచురము చేయ
బడు చుండుటనుబట్టి, మొదట మీ యందరినిమిత్తము
యేసుక్రీస్తుద్వారా నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు
9 – చెల్లించుచున్నాను.। ఇప్పుడేలాగైనను ఆటంకము
10 లేకుండ మీ యొద్దకు వచ్చుటకు దేవుని చిత్తమువలన
నాకు వీలుకలుగునేమో అని, నా ప్రార్థనలయందు
ఎల్లప్పుడు ఆయనను బతిమాలుకొనుచు, మిమ్మును
గూర్చి యెడతెగక జ్ఞాపకము చేసికొనుచున్నాను.
ఇందుకు ఆయన కుమారుని సువార్త విషయమై నేను
నా ఆత్మయందు సేవించుచున్న దేవుడే నాకు సాక్షి.।
11 మీరు స్థిరపడవలెనని, అనగా మీకును నాకును
కలిగియున్న విశ్వాసముచేత, అనగా మనము ఒకరి
విశ్వాసముచేత ఒకరము ఆదరణపొందవలెనని।
12 ఆత్మసంబంధమైన కృపావరమేదైనను మీకిచ్చుటకు
మిమ్మును చూడవలెనని మిగుల అపేక్షించుచున్నాను.।
13 సహోదరులారా, నేను ఇతరులైన అన్యజనులలో
ఫలము పొందినట్లు మీలోకూడ ఫలమేదైనను పొందవ
లెనని అనేక పర్యాయములు మీయొద్దకు రానుద్దే
శించితిని; గాని యిదివరకు ఆటంకపరచబడితిని; ఇది
మీకు తెలియకుండుట నా కిష్టములేదు। గ్రీసుదేశస్థుల 14
కును గ్రీసుదేశస్థులు కాని వారికిని, జ్ఞానులకును
మూఢులకును నేను ఋణస్థుడను.। కాగా నావలననై 15
నంతమట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రక
టించుటకు సిద్ధముగా ఉన్నాను.। సువార్తను గూర్చి 16
నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము
ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ
రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది.।
ఎందుకనిన – నీతిమంతుడు విశ్వాసమూలముగా 17
జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూల
ముగా అంత కంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని
నీతి దానియందు బయలుపరచబడుచున్నది.
దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యుల 18
యొక్క సమస్త భక్తిహీనతమీదను, దుర్నీతిమీదను
దేవుని కోపము పరలోకమునుండి బయలుపరచబడు
చున్నది.। ఎందుకనగా దేవునిగూర్చి తెలియ శక్య 19
మైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది; దేవుడు
అది వారికి విశదపరచెను.। ఆయన అదృశ్య లక్షణ 20
ములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును,
జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను
ఆలోచించుటవలన తేటపడుచున్నవి గనుక వారు
నిరుత్తరులై యున్నారు.। మరియు వారు దేవుని 21
నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచలేదు,
కృతజ్ఞతాస్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాద
ములయందు వ్యర్థులైరి.। వారి అవివేక హృదయము 22
అంధకారమయమాయెను; తాము జ్ఞానులమని
చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి.। వారు అక్షయుడగు 23
దేవుని మహిమను క్షయమగు మనుష్యులయొక్కయు,
పక్షులయొక్కయు, చతుష్పాద జంతువులయొక్కయు,
పురుగులయొక్కయు, ప్రతిమాస్వరూపముగా
మార్చిరి.
ఈ హేతువుచేత వారు తమ హృదయముల దురా 24
శలను అనుసరించి, తమ శరీరములను పరస్పరము
అవమాన పరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు
అప్పగించెను.। అట్టివారు దేవుని సత్యమును అసత్య 25
మునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును
పూజించి సేవించిరి. యుగముల వరకు ఆయన
స్తోత్రార్హుడై యున్నాడు, ఆమేన్.

[1] క్రీస్తు అను శబ్దమునకు అభిషిక్తుడని అర్థము.

26 అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు
వారిని అప్పగించెను. వారి స్త్రీలు సయితము స్వాభా
వికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన
27 ధర్మమును అనుసరించిరి.। అటువలె పురుషులు కూడ
స్త్రీయొక్క స్వాభావికమైన ధర్మమును విడిచి, పురు
షులతో పురుషులు అవాచ్యమైనదిచేయుచు, తమ
తప్పిదమునకు తగిన ప్రతిఫలమును పొందుచు
ఒకరియెడల ఒకరు కామతప్తులైరి.
28 మరియు వారు తమ మనస్సులో దేవునికి
చోటియ్య నొల్లకపోయిరి గనుక చేయరాని కార్యములు
చేయుటకు దేవుడు భ్రష్ట మనస్సుకు వారినప్ప
29 గించెను.। అట్టివారు సమస్తమైన దుర్నీతిచేతను,
దుష్టత్వముచేతను, లోభముచేతను, ఈర్ష్యచేతను
నిండుకొని, మత్సరము నరహత్య కలహము కపటము
30 వైరమనువాటితో నిండినవారై। కొండెగాండ్రును
అపవాదకులును, దేవద్వేషులును, హింసకులును,
అహంకారులును, బింకములాడువారును, చెడ్డవాటిని
కల్పించువారును, తలిదండ్రుల కవిధేయులును,
31 అవివేకులును। మాట తప్పువారును అనురాగ రహితు
32 లును, నిర్దయులునైరి.। ఇట్టి కార్యములను అభ్యసించు
వారు మరణమునకు తగినవారు అను దేవుని న్యాయ
విధిని వారు బాగుగ ఎరిగియుండియు, వాటిని చేయు
చున్నారు. ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించు
వారితో సంతోషముగా సమ్మతించుచున్నారు.

2 కాబట్టి తీర్పు తీర్చు మనుష్యుడా, నీ వెవడవైనను
సరే నిరుత్తరుడవై యున్నావు. దేనివిషయములో
ఎదుటి వానికి తీర్పు తీర్చుచున్నావో దాని విషయ
ములో నీవే నేరస్థుడవని తీర్పు తీర్చుకొనుచున్నావు;
ఏలయనగా తీర్పు తీర్చు నీవును అట్టి కార్యములనే
2 చేయుచున్నావు కావా?। అట్టి కార్యములు చేయు
వారిమీద దేవుని తీర్పు సత్యమును అనుసరించినదే
3 అని యెరుగుదుము.। అట్టి కార్యములు చేయువారికి
తీర్పు తీర్చుచు వాటినే చేయుచున్న మనుష్యుడా,
నీవు దేవుని తీర్పు తప్పించు కొందువని అను
4 కొందువా?। లేదా, దేవుని అనుగ్రహము మారు
మనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని
యెరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును
5 దీర్ఘ శాంతమును తృణీకరించుదువా?। నీ కాఠిన్య
మును, మార్పు పొందని నీ హృదయమును అను
సరించి, ఉగ్రత దినమందు, అనగా దేవుని న్యాయమైన
తీర్పు బయలుపరచబడు దినమందు నీకు నీవే
6 ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు.। ఆయన
ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫల
7 మిచ్చును.। సత్ క్రియను ఓపికగా చేయుచు,
మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి
నిత్యజీవము నిచ్చును.। అయితే భేదములు పుట్టించి, 8
సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారి మీదికి 9
దేవుని ఉగ్రతయు రౌద్రమును వచ్చును. దుష్కా
ర్యము చేయు ప్రతి మనుష్యుని ఆత్మకు, మొదట
యూదునికి గ్రీసుదేశస్థునికికూడ, శ్రమయు వేదనయు
కలుగును.। సత్ క్రియ చేయు ప్రతివానికి, మొదట 10
యూదునికి గ్రీసుదేశస్థునికికూడ, మహిమయు
ఘనతయు సమాధానమును కలుగును.। దేవునికి 11
పక్షపాతములేదు. ధర్మశాస్త్రము లేక పాపము చేసిన 12
వారందరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరు;
ధర్మశాస్త్రము కలిగినవారై పాపము చేసినవారందరు
ధర్మశాస్త్రానుసారముగా తీర్పు నొందుదురు.।
ధర్మశాస్త్రము వినువారు దేవుని దృష్టికి నీతిమంతులు 13
కారుగాని ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించు
వారే నీతిమంతులుగా ఎంచబడుదురు.। ధర్మశాస్త్రము 14
లేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధ
మైన క్రియలను చేసినయెడల వారు ధర్మశాస్త్రము
లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు.।
అట్టివారి మనస్సాక్షి కూడ సాక్ష్యమిచ్చుచుండగను, 15
వారి తలంపులు ఒక దానిమీద ఒకటి తప్పు మోపుచు
లేక తప్పులేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్రసారము
తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపు
చున్నారు.। దేవుడు నా సువార్త ప్రకారము యేసు 16
క్రీస్తుద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించు
దినమందు ఈలాగు జరుగును.

నీవు యూదుడవని పేరు పెట్టుకొని ధర్మశాస్త్ర 17
మును ఆశ్రయించి దేవునియందు అతిశయించు
చున్నావు కావా?। ఆయన చిత్తమెరిగి, ధర్మశాస్త్ర 18
మందు ఉపదేశము పొందిన వాడవై శ్రేష్ఠమైనవాటిని
మెచ్చుకొనుచున్నావు కావా?। జ్ఞానసత్యస్వరూపమైన 19
ధర్మశాస్త్రము గలవాడవైయుండి–నేను గ్రుడ్డివారికి
త్రోవచూపువాడను,। చీకటిలో ఉండువారికి వెలుగును, 20
బుద్ధిహీనులకు శిక్షకుడను, బాలురకు ఉపాధ్యాయు
డనై యున్నానని నీయంతట నీవే ధైర్యము వహించు
కొనుచున్నావు కావా?। ఎదుటివానికి బోధించు నీవు 21
నీకు నీవే బోధించుకొనవా? దొంగిలవద్దని ప్రకటించు
నీవు దొంగిలెదవా?। వ్యభిచరింపవద్దని చెప్పు నీవు 22
వ్యభిచరించెదవా? విగ్రహములను అసహ్యించుకొను
నీవు గుళ్లను దోచెదవా?। ధర్మశాస్త్రమందు అతి 23
శయించు నీవు ధర్మశాస్త్రము మీరుటవలన దేవుని
అవమానపరచెదవా?। వ్రాయబడిన ప్రకారము 24
మిమ్మునుబట్టియేగదా దేవుని నామము అన్యజనుల
మధ్యను దూషింపబడుచున్నది?। నీవు ధర్మశాస్త్ర 25
మును అనుసరించి ప్రవర్తించు వాడవైతివా, సున్నతి
ప్రయోజనకరమగును గాని ధర్మశాస్త్రమును అతి

క్రమించువాడవైతివా, నీ సున్నతి సున్నతి కాకపోవును.।
26 కాబట్టి సున్నతి లేనివాడు ధర్మశాస్త్రపు నీతివిధులను
గైకొనిన యెడల అతడు సున్నతి లేనివాడై యుండియు
27 సున్నతిగలవాడుగా ఎంచబడును గదా?। మరియు
స్వభావమునుబట్టి సున్నతి లేనివాడు ధర్మశాస్త్రమును
నెరవేర్చినయెడల అక్షరమును సున్నతియు గలవాడవై
ధర్మశాస్త్రమును అతిక్రమించు నీకు తీర్పు తీర్చడా?।
28 బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాడు;
శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు.।
29 అయితే అంతరంగమందు యూదుడైన వాడే యూదుడు.
మరియు సున్నతి హృదయ సంబంధమైనదై ఆత్మ
యందు జరుగునదే గాని అక్షరమువలన కలుగునది
కాదు. అట్టివానికి మెప్పు మనుష్యులవలన కలుగదు
దేవునివలననే కలుగును.

3 అట్లయితే యూదునికి కలిగిన గొప్పతనమేమి?
2 సున్నతివలన ప్రయోజనమేమి?। ప్రతివిషయ
మందును అధికమే. మొదటిది, దేవోక్తులు యూదుల
3 పరము చేయబడెను.। కొందరు అవిశ్వాసులైన నేమి?
వారు అవిశ్వాసులైనందున దేవుడు నమ్మతగినవాడు
కాక పోవునా?[1] అట్లనరాదు.
4 నీ మాటలలో నీవు నీతిమంతుడవుగా తీర్చబడు
నట్లును
నీవు వ్యాజ్యెమాడునప్పుడు గెలుచునట్లును.
అని వ్రాయబడిన ప్రకారము ప్రతి మనుష్యుడును
అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాక
5 తీరడు.। మన దుర్నీతి దేవుని నీతికి ప్రసిద్ధి కలుగజేసిన
యెడల ఏమందుము? ఉగ్రతను చూపించు దేవుడు
అన్యాయస్థుడగునా? నేను మనుష్యరీతిగా మాటలాడు
6 చున్నాను;। అట్లనరాదు. అట్లయిన యెడల దేవుడు
7 లోకమునకు ఎట్లు తీర్పు తీర్చును?। దేవునికి మహిమ
కలుగునట్లు నా అసత్యమువలన దేవుని సత్యము
ప్రబలినయెడల నేనికను పాపినైనట్టు తీర్పు పొంద
8 నేల?। మేలు కలుగుటకు కీడు చేయుదమని మేము
చెప్పుచున్నామని, కొందరు మమ్మును దూషించి
చెప్పు ప్రకారము మేమెందుకు చెప్పరాదు? అట్టివారికి
కలుగు శిక్షావిధి న్యాయమే.
9 ఆలాగైన ఏమందుము? మేము వారికంటె శ్రేష్ఠు
లమా? తక్కువవారమా? ఎంతమాత్రమును కాము.
యూదులేమి గ్రీసుదేశస్థులేమి అందరును పాపమునకు
లోనైయున్నారని యింతకుముందు దోషారోపణ
చేసియున్నాము.
10 ఇందునుగూర్చి వ్రాయబడినదేమనగా –
11 నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు
గ్రహించువాడెవడును లేడు
దేవుని వెదకువాడెవడును లేడు
అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలిన 12
వారైరి.
మేలుచేయువాడు లేడు, ఒక్కడైనను లేడు.
వారి గొంతుక తెరచిన సమాధి, తమ నాలుకతో 13
మోసము చేయుదురు;
వారి పెదవుల క్రింద సర్పవిషమున్నది
వారి నోటినిండ శపించుటయు పగయు ఉన్నవి. 14
రక్తము చిందించుటకు వారి పాదములు పరుగెత్తు 15
చున్నవి.
నాశనమును కష్టమును వారి మార్గములలో ఉన్నవి. 16
శాంతిమార్గము వారెరుగరు. 17
వారి కన్నుల యెదుట దేవుని భయము లేదు. 18
ప్రతి నోరు మూయబడునట్లును, సర్వలోకము 19
దేవుని శిక్షకు పాత్రమగునట్లును, ధర్మశాస్త్రము చెప్పు
చున్న వాటినన్నిటిని ధర్మశాస్త్రమునకు లోనైనవారితో
చెప్పుచున్నదని యెరుగుదుము.। ఏలయనగా ధర్మ 20
శాస్త్ర సంబంధమైన క్రియలమూలముగా ఏ మనుష్యు
డును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు;
ధర్మశాస్త్రమువలన పాపమనగా ఎట్టిదో తెలియబడు
చున్నది.। ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా 21
దేవుని నీతిబయలుపడుచున్నది; దానికి ధర్మశాస్త్ర
మును ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు.। అది 22
యేసుక్రీస్తునందలి విశ్వాసమూలమైనదై, నమ్ము
వారందరికి కలుగు దేవుని నీతియైయున్నది.। ఏ 23
భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు
అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు.।
కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసు 24
నందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతి
మంతులని తీర్చబడుచున్నారు.। పూర్వము చేయ 25
బడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించి
నందున, ఆయన తన నీతిని కనువరచవలెనని।
క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసముద్వారా ఆయ 26
నను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి
కాలమందు తన నీతిని కనబరచునిమిత్తము, తాను
నీతిమంతుడును యేసునందు విశ్వాసముగలవానిని
నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన
ఆలాగు చేసెను.। కాబట్టి అతిశయకారణ మెక్కడ? 27
అది కొట్టి వేయబడెను. ఎట్టి న్యాయమునుబట్టి అది
కొట్టి వేయబడెను? క్రియాన్యాయమును బట్టియా?
కాదు, విశ్వాసన్యాయమును బట్టియే.। కాగా ధర్మశాస్త్ర 28
సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసమువలననే

[1] లేక, వారి అవిశ్వాసము దేవుని విశ్వాస్యతను వ్యర్థముచేయునా?.

మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని
29 యెంచుచున్నాము.। దేవుడు యూదులకు మాత్రమే
దేవుడా? అన్యజనులకు దేవుడు కాడా? అవును,
30 అన్యజనులకును దేవుడే.। దేవుడు ఒకడే గనుక,
ఆయన సున్నతి గలవారిని విశ్వాస మూలముగాను,
సున్నతి లేనివారిని విశ్వాసముద్వారాను, నీతిమంతు
31 లనుగా తీర్చును.। విశ్వాసముద్వారా ధర్మశాస్త్రమును
నిరర్థకము చేయుచున్నామా? అట్లనరాదు; ధర్మశాస్త్ర
మును స్థిరపరచుచున్నాము.

4 కాబట్టి శరీరము విషయమై మన మూలపురుషుడగు
2 అబ్రాహామునకేమి దొరికెనని అందుము.। అబ్రాహాము
క్రియల మూలముగా నీతిమంతుడని తీర్చబడినయెడల
అతనికి అతిశయకారణము కలుగును గాని అది దేవుని
3 యెదుట కలుగదు.। లేఖనమేమి చెప్పుచున్నది?
అబ్రాహాము దేవుని నమ్మెను, అది అతనికి నీతిగా
4 ఎంచబడెను। పని చేయువానికి జీతము ఋణమేగాని
5 దానమని యెంచబడదు.। పనిచేయక, భక్తిహీనుని
నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచు
వానికి వాని విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది.।
6 ఆ ప్రకారమే క్రియలు లేకుండ దేవుడెవనిని నీతి
మంతుడుగా ఎంచునో ఆ మనుష్యుడు ధన్యుడని
7 దావీదుకూడ చెప్పుచున్నాడు.। ఏలాగనగా –

తన అతిక్రమములకు పరిహారము నొందినవాడు
తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు
ధన్యుడు.

8 ప్రభువు చేత నిర్దోషియని ఎంచబడినవాడు
9 ధన్యుడు.। ఈ ధన్యవచనము సున్నతిగలవారినిగూర్చి
చెప్పబడినదా సున్నతిలేనివారినిగూర్చికూడ చెప్ప
బడినదా? అబ్రాహాము యొక్క విశ్వాస మతనికి నీతి
10 అని యెంచబడెననుచున్నాము గదా?। మంచిది; అది
ఏ స్థితి యందు ఎంచబడెను? సున్నతి కలిగి యుండి
నప్పుడా సున్నతి లేనప్పుడా? సున్నతి కలిగి యుండి
11 నప్పుడు కాదు సున్నతి లేనప్పుడే.। మరియు సున్నతి
లేని వారైనను, నమ్మినవారికందరికి అతడు తండ్రి
యగుటవలన వారికి నీతి ఆరోపించుటకై, అతడు
సున్నతి పొందకమునుపు, తనకు కలిగిన విశ్వాసము
వలననైన నీతికి ముద్రగా, సున్నతి అను గురుతు
12 పొందెను.। మరియు సున్నతి గలవారికిని తండ్రియగు
టకు, అనగా సున్నతిమాత్రము పొందినవారు గాక,
మన తండ్రియైన అబ్రాహాము సున్నతి పొందక
మునుపు అతనికి కలిగిన విశ్వాసముయొక్క అడుగు
జాడలనుబట్టి నడుచుకొనిన వారికి తండ్రి అగుటకు,
13 అతడు ఆ గురుతు పొందెను.। అతడు లోకమునకు
వారసుడగునను వాగ్దానము అబ్రాహామునకైనను అతని
సంతానమునకైనను ధర్మశాస్త్రమూలముగా కలుగ
లేదుగాని విశ్వాసమువలననైన నీతి మూలముగానే
కలిగెను.। ధర్మశాస్త్ర సంబంధులు వారసులైన యెడల 14
విశ్వాసము వ్యర్థమగును, వాగ్దానమును నిరర్థక
మగును.। ఏలయనగా ధర్మశాస్త్రము ఉగ్రతను పుట్టిం 15
చును; ధర్మశాస్త్రము లేని యెడల అతిక్రమమును
లేక పోవును.। ఈ హేతువుచేతను ఆ వాగ్దానమును 16
యావత్సంతతికి, అనగా ధర్మశాస్త్రముగలవారికి
మాత్రముకాక అబ్రాహామునకున్నట్టి విశ్వాసముగల
వారికికూడ దృఢము కావలెనని, కృప ననుసరించినదై
యుండునట్లు, అది విశ్వాసమూలమైనదాయెను.।
తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా మృతు 17
లను సజీవులనుగా చేయువాడును, లేనివాటిని
ఉన్నట్టు గానే పిలుచువాడునైన దేవుని యెదుట,
అతడు మనకందరికి తండ్రియైయున్నాడు – ఇందును
గూర్చి

– నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని
అని వ్రాయబడియున్నది.। – నీ సంతానము ఈలాగు 18
ఉండునని చెప్పినదానినిబట్టి తానవేక జనములకు
తండ్రియగునట్లు, నిరీక్షణకు ఆధారము లేనప్పుడు
అతడు నిరీక్షణ కలిగి నమ్మెను.। మరియు అతడు 19
విశ్వాసమునందు బలహీనుడు కాక, రమారమి
నూరేండ్ల వయస్సుగలవాడై యుండి, అప్పటికి తన
శరీరము మృతతుల్యమైనట్టును, శారాగర్భమును
మృతతుల్యమైనట్టును ఆలోచించెను గాని,। అవి 20
శ్వాసమువలన దేవుని వాగ్దానమునుగూర్చి సందే
హింపక। దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము 21
చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా
విశ్వసించి విశ్వాసమువలన బలమునొందెను.। అందు 22
చేత అది అతనికి నీతిగా ఎంచబడెను.। అది అతనికి 23
ఎంచబడెనని అతని నిమిత్తము మాత్రమే కాదుగాని।
మన ప్రభువైన యేసును మృతులలోనుండి లేపిన 24
వానియందు విశ్వాసముంచిన మనకును ఎంచబడునని
మన నిమిత్తముకూడ వ్రాయబడెను.। ఆయన మన 25
అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము
నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను.

కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతుల 5
ముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా
దేవునితో సమాధానము కలిగియుందము[1]। మరియు 2
ఆయనద్వారామనము విశ్వాసమువలన ఈ కృప
యందు ప్రవేశముగల వారమై, అందులో నిలిచి
యుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణనుబట్టి

[1] కొన్నిప్రాచీనప్రతులలో – కలిగియున్నాము అని పాఠాంతరము.

3 అతిశయ పడుచున్నాము.। అంతే కాదు; శ్రమ ఓర్పును,
4 ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను[1] కలుగజేయునని
యెరిగి శ్రమలయందును అతిశయపడుదము.।
5 ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు
అను గ్రహింపబడిన పరిశుద్ధాత్మద్వారా దేవుని ప్రేమ
మన హృదయములలో కుమ్మరింపబడియున్నది.।
6 ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా,
క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనులకొరకు చనిపోయెను.।
7 నీతి మంతునికొరకు సహితము ఒకడు చనిపోవుట
అరుదు; మంచివానికొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ
8 తెగింపవచ్చును.। అయితే దేవుడు మనయెడల తన
ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను
పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చని
9 పోయెను.। కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు
నీతిమంతుల ముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా
ఆయన ద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము.।
10 ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమా
రుని మరణముద్వారా మనము దేవునితో సమాధాన
పరచబడిన యెడల సమాధానపరచబడిన వారమై,
ఆయన జీవించుటచేత మరి నిశ్చయముగా రక్షింపబడు
11 దుము.। అంతేకాదు; మన ప్రభువైన యేసు క్రీస్తుద్వారా
మనము దేవునియందు అతిశయపడుచున్నాము;
ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధానస్థితి
పొందియున్నాము.
12 ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును
పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు
ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము
చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమా
13 యెను.[2]। ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చిన దనుక
పాపము లోకములో ఉండెను గాని ధర్మశాస్త్రము
14 లేనప్పుడు పాపము ఆరోపింపబడదు.। అయినను
ఆదాముచేసిన అతిక్రమమును బోలి పాపము చేయని
వారిమీదకూడ, ఆదాము మొదలుకొని మోషే వరకు
మరణ మేలెను; ఆదాము రాబోవువానికి గురుతై
15 యుండెను.। అయితే అపరాధము కలిగినట్టు కృపా
వరము కలుగలేదు. ఎట్లనగా ఒకని అపరాధమువలన
అనేకులు చనిపోయినయెడల మరి యెక్కువగా దేవుని
కృపయు, యేసుక్రీస్తను ఒక మనుష్యుని కృపచేతనైన
16 దానమును, అనేకులకు విస్తరించెను.। మరియు
పాపము చేసిన యొకనివలన శిక్షావిధి కలిగినట్టు ఆ
దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధ
మూలముగా వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను;
కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా
వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు
కారణమాయెను.। మరణము ఒకని అపరాధమూల 17
మున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలినయెడల
కృపాబాహుళ్యమును నీతిదానమును పొందువారు
జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను
ఒకని ద్వారానే యేలుదురు.। కాబట్టి తీర్పు ఒక్క 18
అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని
శిక్షావిధి కలుగుటకు ఏలాగు కారణమాయెనో, ఆలాగే
ఒక్క పుణ్య కార్యమువలన కృపాదానము మనుష్యుల
కందరికిని జీవప్రదమైన నీతి విధింపబడుటకు కారణ
మాయెను.। ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయత 19
వలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో,
ఆలాగే ఒకని విధేయతవలన అనేకులు నీతిమంతు
లుగా చేయబడుదురు.। మరియు అపరాధము విస్త 20
రించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను. అయినను 21
పాపము మరణమును ఆధారము చేసికొని యేలాగు
ఏలెనో, ఆలాగే నిత్యజీవము కలుగుటకై, నీతిద్వారా
కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా
ఏలునిమిత్తము పాపమెక్కడ విస్తరించెనో అక్కడ కృప
అపరిమితముగా విస్తరించెను.

6 ఆలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని
పాపమందు నిలిచియుందుమా?। అట్లనరాదు. పాపము 2
విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు
దానిలో జీవించుదుము?। క్రీస్తు యేసులోనికి బాప్తి 3
స్మము పొందిన మనమందరము ఆయన మరణము
లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?। కాబట్టి 4
తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు
లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందిన
వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన
మరణములో పాలు పొందుటకై ఆయనతోకూడ
పాతిపెట్టబడితిమి.। మరియు ఆయన మరణము 5
యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగల
వారమైన యెడల, ఆయన పునరుత్థానముయొక్క
సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగల వారమై
యుందుము.। ఏమనగా మనమికను పాపమునకు 6
దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగు
నట్లు, మన ప్రాచీన స్వభావము[3] ఆయనతోకూడ
సిలువవేయబడెనని యెరుగుదుము.। చనిపోయిన 7
వాడు పాపవిముక్తుడనితీర్పుపొంది యున్నాడు.।
మనము క్రీస్తుతోకూడ చనిపోయిన యెడల, మృతుల 8
లోనుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణము 9
నకు ఇకను ఆయనమీద ప్రభుత్వము లేదనియు ఎరిగి,
ఆయనతోకూడ జీవించుదుమని నమ్ముచున్నాము.।

[1] శీలము. [2] మూలభాషలో–అందరిద్వారా వ్యాపించెను. [3] మూలభాషలో–ప్రాచీన పురుషుడు.

10 ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము
విషయమై, ఒక్కమారే చనిపోయెను గాని ఆయన
జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించు
11 చున్నాడు। అటువలె మీరును పాపము విషయమై
మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసు
నందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచు
కొనుడి.
12 కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు
లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి.।
13 మరియు మీ అవయవములను దుర్నీతి సాధనము
లుగా[1] పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతుల
లోనుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి
అప్పగించుకొనుడి, మీ అవయవములను నీతిసాధన
14 ములుగా దేవునికి అప్పగించుడి.। మీరు కృపకే గాని
ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు గనుక పాపము
మీ మీద ప్రభుత్వము చేయదు.
15 అట్లయినయెడల కృపకే గాని ధర్మశాస్త్రమునకు
లోనగువారము కామని పాపము చేయుదమా?
16 అదెన్నటికిని కూడదు.। లోబడుటకు దేనికి మిమ్మును
మీరు దాసులుగా అప్పగించుకొందురో, అది చావు
నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా
విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే
17 దాసులగుదురని మీరెరుగరా?। మీరు పాపమునకు
దాసులై యుంటిరిగాని యే ఉపదేశక్రమమునకు మీరు
అప్పగింపబడితిరో, దానికి హృదయపూర్వకముగా
18 లోబడినవారై,। పాపమునుండి విమోచింపబడి నీతికి
19 దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము.। మీ శరీర
బలహీనతను బట్టి మనుష్య రీతిగా మాటలాడు
చున్నాను; ఏమనగా అక్రమము చేయుటకై, అపవిత్రత
కును అక్రమమునకును మీ అవయవములను దాసు
లుగా ఏలాగు అప్పగించితిరో, ఆలాగే పరిశుద్ధత
కలుగుటకై యిప్పుడు మీ అవయవములను నీతికి
20 దాసులుగా అప్పగించుడి.। మీరు పాపమునకు దాసులై
యున్నప్పుడు నీతివిషయమై నిర్బంధము లేనివారై
21 యుంటిరి.। అప్పటి క్రియలవలన మీకేమి ఫలము
కలిగెను? వాటినిగురించి మీరిప్పుడు సిగ్గుపడు
22 చున్నారు కారా? వాటి అంతము మరణమే.। అయినను
ఇప్పుడు పాపమునుండి విమోచింపబడి దేవునికి
దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము;
23 దాని అంతము నిత్యజీవము.। ఏలయనగా పాపము
వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని
కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్య
జీవము.

సహోదరులారా, మనుష్యుడు బ్రదికినంతకాలమే 7
ధర్మశాస్త్రమతనిమీద ప్రభుత్వము చేయుచున్నదని
మీకు తెలియదా? ధర్మశాస్త్రము ఎరిగిన మీతో మాట
లాడుచున్నాను.। భర్తగల స్త్రీ, భర్త బ్రదికియున్నంత 2
వరకే ధర్మశాస్త్రమువలన అతనికి బద్ధురాలు గాని,
భర్త చనిపోయిన యెడల భర్త విషయమైన ధర్మశాస్త్ర
మునుండి ఆమె విడుదల పొందును.। కాబట్టి భర్త 3
బ్రదికియుండగా ఆమె వేరొక పురుషుని[2] చేరినయెడల
వ్యభిచారిణియనబడును గాని, భర్తచనిపోయిన
యెడల ఆమె ధర్మశాస్త్రమునుండి విడుదల పొందెను
గనుక వేరొక పురుషుని వివాహము చేసికొనినను
వ్యభిచారిణి కాకపోవును.। కావున నా సహోదరులారా, 4
మనము దేవునికొరకు ఫలమును ఫలించునట్లు మృతు
లలోనుండి లేపబడిన క్రీస్తు అనువేరొకని చేరుటకై
మీరును ఆయన శరీరముద్వారా ధర్మశాస్త్రము
విషయమై మృతులైతిరి.। ఏలయనగా మనము 5
శరీరసంబంధులమై యుండినప్పుడు మరణార్థమైన
ఫలమును ఫలించుటకై, ధర్మశాస్త్రమువలననైన
పాపేచ్ఛలు మన అవయవములలో కార్యసాధకములై
యుండెను.। ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో 6
దానివిషయమై చనిపోయినవారమై, ధర్మశాస్త్రము
నుండి విడుదల పొందితిమి గనుక మనము అక్షరాను
సారమైన ప్రాచీనస్థితి గలవారము కాక ఆత్మానుసార
మైన నవీనస్థితి గలవారమై సేవచేయుచున్నాము.
కాబట్టి యేమందుము? ధర్మశాస్త్రము పాపమా 7
యెనా? అట్లనరాదు. ధర్మశాస్త్రమువలననే గాని
పాపమనగా ఎట్టిదో నాకు తెలియకపోవును.
ఆశింపవద్దని ధర్మశాస్త్రము చెప్పనియెడల దురాశ
యన ఎట్టిదో నాకు తెలియకపోవును.। అయితే పాపము 8
ఆజ్ఞను హేతువుచేసికొని[3] సకలవిధమైన దురాశలను
నాయందు పుట్టించెను. ధర్మశాస్త్రము లేనప్పుడు
పాపము మృతము.। ఒకప్పుడు నేను ధర్మశాస్త్రము 9
లేకుండ జీవించుచుంటిని గాని, ఆజ్ఞ వచ్చినప్పుడు
పాపమునకు మరల జీవము వచ్చెను; నేనైతే చని
పోతిని.। అప్పుడు జీవార్థమైన ఆజ్ఞ నాకు మరణార్థ 10
మైనట్టు కనబడెను.। ఏలయనగా పాపము ఆజ్ఞను 11
హేతువుచేసికొని[4] నన్ను మోసపుచ్చి దానిచేత నన్ను
చంపెను.। కాబట్టి ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది, 12
ఆజ్ఞకూడ పరిశుద్ధమైనదియు నీతిగలదియు ఉత్తమ
మైనదియునై యున్నది.। ఉత్తమమైనది నాకు మరణకర 13
మాయెనా? అట్లనరాదు. అయితే పాపము ఉత్తమమైన
దాని మూలముగా నాకు మరణము కలుగజేయుచు,
పాపము పాపమైనట్టు అగుపడు నిమిత్తము, అనగా

[1] లేక, ఆయుధములుగా. [2] అసలుమాట–వివాహము చేసికొనినయెడల. [3] లేక, ఆజ్ఞద్వారా. [4] లేక, ఆజ్ఞద్వారా.

పాపము ఆజ్ఞమూలముగా అత్యధిక పాపమగు నిమి
14 త్తము, అది నాకు మరణకరమాయెను.। ధర్మశాస్త్రము
ఆత్మ సంబంధమైనదని యెరుగుదుము; అయితే నేను
పాపమునకు అమ్మబడి శరీరసంబంధినై యున్నాను.।
15 ఏలయనగా నేను చేయునది నేనెరుగను; నేను చేయ
నిచ్ఛయించునది చేయక ద్వేషించునదియే చేయు
16 చున్నాను.। ఇచ్ఛయింపనిది నేను చేసినయెడల ధర్మ
శాస్త్రము శ్రేష్ఠమైనదైనట్టు ఒప్పుకొనుచున్నాను.।
17 కావున ఇకను దాని చేయునది నాయందు నివసించు
18 పాపమే గాని నేను కాదు.। నాయందు, అనగా నా
శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగు
దును. మేలైనది చేయవలెనను కోరిక నాకు కలుగు
చున్నది గాని, దానిని చేయుట నాకు కలుగుటలేదు.।
19 నేను చేయగోరు మేలుచేయక చేయగోరని కీడు
20 చేయుచున్నాను.। నేను కోరని దానిని చేసినయెడల,
దానిని చేయునది నాయందు నివసించు పాపమే గాని
21 యికను నేను కాదు.। కాబట్టి మేలు చేయగోరు నాకు
కీడు చేయుట కలుగుచున్నదను ఒక నియమము నాకు
22 కనబడుచున్నది.। అంతరంగపురుషుని బట్టి దేవుని
ధర్మశాస్త్రమునందు నేను ఆనందించుచున్నాను గాని।
23 వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు
నాకు కనబడుచున్నది. అది నా మనస్సు నందున్న
ధర్మశాస్త్రముతో పోరాడుచు నా అవయవములలో
నున్న పాపనియమమునకు నన్ను చెరపట్టి లోబరచు
24 కొనుచున్నది.। అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను?
ఇట్టి మరణమునకు లోనగు శరీరమునుండి నన్నెవడు
25 విడిపించును?। మన ప్రభువైన యేసు క్రీస్తుద్వారా
దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. కాగా
మనస్సు విషయములో నేను దైవనియమమునకును,
శరీర విషయములో పాపనియమమునకును దాసుడనై
యున్నాను.

8 కాబట్టి యిప్పుడు క్రీస్తుయేసునందున్నవారికి ఏ
2 శిక్షావిధియు లేదు.। క్రీస్తుయేసునందు జీవమునిచ్చు
ఆత్మయొక్క నియమము పాపమరణముల నియ
మమునుండి నన్ను విడిపించెను. ఎట్లనగా ధర్మ
శాస్త్రము దేనిని చేయజాలక పోయెనో దానిని దేవుడు
3 చేసెను.। శరీరము ననుసరింపక ఆత్మ ననుసరించియే
4 నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన
నీతివిధి నెరవేర్చబడవలెనని పాప పరిహారము
నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప
శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపము
5 నకు శిక్ష విధించెను.। శరీరానుసారులు శరీరవిషయ
ములమీద మనస్సు నుంతురు; ఆత్మానుసారులు
ఆత్మవిషయములమీద మనస్సు నుంతురు; శరీరాను
సారమైన మనస్సు మరణము;। ఆత్మానుసారమైన 6
మనస్సు జీవమును సమాధానమునై యున్నది.।
ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి 7
విరోధమైయున్నది; అది దేవుని ధర్మశాస్త్రమునకు
లోబడదు, ఏమాత్రమును లోబడనేరదు.। కాగా 8
శరీరస్వభావము గలవారు దేవుని సంతోషపరచనేరరు.।
దేవుని ఆత్మ మీలో నివసించియున్నయెడల మీరు 9
ఆత్మస్వభావము గలవారే గాని శరీర స్వభావము
గలవారు కారు.[1] ఎవడైనను క్రీస్తు ఆత్మ లేనివాడైతే
వాడాయనవాడు కాడు.। క్రీస్తు మీలోనున్నయెడల 10
మీ శరీరము పాపవిషయమై మృతమైనది గాని మీ
ఆత్మ నీతివిషయమై జీవము కలిగియున్నది.।
మృతులలోనుండి యేసును లేపినవాని ఆత్మ మీలో 11
నివసించినయెడల, మృతులలోనుండి క్రీస్తుయేసును
లేపినవాడు చావునకులోనైన మీ శరీరములను కూడ
మీలో నివసించుచున్న తన ఆత్మద్వారా జీవింప
జేయును.

కాబట్టి సహోదరులారా, శరీరానుసారముగా 12
ప్రవర్తించుటకు మనము శరీరమునకు ఋణస్థులము
కాము.। మీరు శరీరానుసారముగా ప్రవర్తించినయెడల 13
చావవలసినవారై యుందురు గాని ఆత్మచేత శారీర
క్రియలను చంపినయెడల జీవించెదరు.। దేవుని 14
ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు
దేవుని కుమారులై యుందురు.। ఏలయనగా మరల 15
భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదుగాని
దత్తపుత్రాత్మను[2] పొందితిరి. ఆ ఆత్మ కలిగినవారమై
మనము–అబ్బా తండ్రీ అని మొఱ్ఱపెట్టుచున్నాము.।
మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో 16
కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు.। మనము పిల్లలమైతే 17
వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో
కూడ మహిమపొందుటకు ఆయనతో శ్రమపడిన
యెడల, క్రీస్తుతోడి వారసులము.

మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమయెదుట 18
ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నతగినవి కావని యెంచు
చున్నాను.। దేవుని కుమారుల ప్రత్యక్షతకొరకు సృష్టి 19
మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టుచున్నది.।
ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్య 20
ములోనుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొంద 21
బోవు మహిమగల స్వాతంత్ర్యము పొందుదునను
నిరీక్షణకలదై, స్వేచ్ఛగా కాక దానిని లోపరచినవాని
మూలముగా వ్యర్థపరచబడెను.। సృష్టి యావత్తు 22
ఇదివరకు ఏకగ్రీవముగా మూలుగుచు ప్రసవవేదన

[1] మూలభాషలో–ఆత్మయందున్న వారేకాని శరీరమందున్నవారుకారు. [2] లేక–స్వీకృత పుత్రాత్మ.

23 పడుచున్నదని యెరుగుదుము.। అంతేకాదు,
ఆత్మయొక్క ప్రథమ ఫలముల నొందిన మనముకూడ
దత్త పుత్రత్వముకొరకు, అనగా మన దేహము యొక్క
విమోచనముకొరకు కనిపెట్టుచు మనలో మనము
24 మూలుగుచున్నాము.। ఏలయనగా మనము నిరీక్షణ
కలిగినవారమై రక్షింపబడితివిు. నిరీక్షింపబడునది
కనబడునప్పుడు, నిరీక్షణతో పనియుండదు; తాను
చూచుచున్న దానికొరకు ఎవడు నిరీక్షించును?।
25 మనము చూడనిదానికొరకు నిరీక్షించిన యెడల
ఓపికతో దానికొరకు కనిపెట్టుదుము.

26 అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి
సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము
యుక్తముగా ఏలాగు ప్రార్థన చేయవలెనో మనకు
తెలియదు గాని, ఉచ్చరింప శక్యముకాని మూలుగు
లతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపనము
27 చేయుచున్నాడు.। మరియు హృదయములను పరి
శోధించువాడు ఆత్మయొక్క మనస్సు ఏదో యెరు
గును; ఏలయనగా ఆయన దేవుని చిత్తప్రకారము
పరిశుద్ధులకొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు.।
28 దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము
చొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్త
మును సమకూడి జరుగుచున్నవని[1] యెరుగుదుము.।
29 ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో
జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు
తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని
30 ముందుగా నిర్ణయించెను.। మరియు ఎవరిని ముందుగా
నిర్ణయించెనో వారిని పిలిచెను; ఎవరిని పిలిచెనో వారిని
నీతిమంతులుగా తీర్చెను; ఎవరిని నీతిమంతులుగా
తీర్చెనో వారిని మహిమపరచెను.

31 ఇట్లుండగా ఏమందుము? దేవుడు మనపక్షమున
32 నుండగా మనకు విరోధియెవడు?। తన సొంతకుమా
రుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరి
కొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు
సమస్తమును మన కెందుకు అనుగ్రహింపడు?।
33 దేవునిచేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపు
34 వాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే;। శిక్ష
విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే; అంతే
కాదు, మృతులలోనుండి లేచినవాడును దేవుని కుడి
పార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము
35 కూడ చేయువాడును ఆయనే। క్రీస్తు ప్రేమనుండి
మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయై
నను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను
ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా?।
ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా– 36

నిన్ను బట్టి దినమెల్ల మేము వధింపబడినవారము
వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడిన
వారము.

అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము 37
వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము.।
మరణమైనను జీవమైనను దేవదూతలైనను ప్రధాను 38-
లైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారు 39
లైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి
ఏదైనను, మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని
ప్రేమనుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా
నమ్ముచున్నాను.

నాకు బహు దుఃఖమును, నా హృదయములో 9
మానని వేదనయు కలవు.। క్రీస్తునందు నిజమే 2
చెప్పుచున్నాను, అబద్ధమాడుట లేదు.। పరిశుద్ధాత్మ 3
యందు నా మనస్సాక్షి నాతోకూడ సాక్ష్యమిచ్చు
చున్నది. సాధ్యమైనయెడల, దేహసంబంధులైన నా
సహోదరుల కొరకు నేను క్రీస్తునుండి వేరై శాపగ్రస్తు
డనై యుండ గోరుదును.। వీరు ఇశ్రాయేలీయులు; 4
దత్తపుత్రత్వమును మహిమయు నిబంధనలును ధర్మ
శాస్త్ర ప్రధానమును అర్చనాచారాదులును వాగ్దాన
ములును వీరివి.। పితరులు వీరివారు; శరీరమునుబట్టి 5
క్రీస్తువీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన
దేవుడైయుండి నిరంతరముస్తోత్రార్హుడై యున్నాడు.
ఆమేన్.। అయితే దేవునిమాట తప్పి పోయినట్టు కాదు; 6
ఇశ్రాయేలు సంబంధులందరును ఇశ్రాయేలీయులు
కారు.। అబ్రాహాము సంతానమైనంత మాత్రముచేత 7
అందరును పిల్లలు కారు గాని

ఇస్సాకువల్లనైనది నీ సంతానము అనబడును,

అనగా శరీరసంబంధులైన పిల్లలు దేవుని పిల్లలు 8
కారుగాని వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని
యెంచబడుదురు.। వాగ్దానరూపమైన వాక్యమిదే– 9

మీదటికి ఈ సమయమునకు వచ్చెదను; అప్పుడు
శారాకు కుమారుడు కలుగును.

అంతేకాదు; రిబ్కా మన తండ్రియైన ఇస్సాకు అను 10-
ఒకనివలన గర్భవతియైనప్పుడు, ఏర్పాటును అను 12
సరించిన దేవుని సంకల్పము, క్రియల మూలముగా
కాక పిలుచు వాని మూలముగానే నిలుకడగా ఉండు
నిమిత్తము, పిల్లలింక పుట్టి మేలైనను కీడైనను చేయక
ముందే

పెద్దవాడు చిన్నవానికి దాసుడగును

అని ఆమెతో చెప్పబడెను.। ఇందునుగూర్చి నేను 13

యాకోబును ప్రేమించితిని, ఏశావును ద్వేషించితిని

[1] కొన్ని ప్రాచీన ప్రతులలో– మేలుకలుగుటకై దేవుడు సమస్తమును సమకూర్చి జరిగించుచున్నాడని పాఠాంతరము.

అని వ్రాయబడి యున్నది.
14 కాబట్టి యేమందుము? దేవునియందు అన్యా
15 యము కలదా? అట్లనరాదు.। అందుకు మోషేతో
ఈలాగు చెప్పుచున్నాడు –
ఎవనిని కరుణింతునో వానిని కరుణింతును; ఎవని
యెడల జాలి చూపుదునో వానియెడల జాలి
చూపుదును.
16 కాగా పొందగోరువానివలననైనను, ప్రయాసపడువాని[1]
వలననైనను కాదు గాని, కరుణించు దేవునివలననే
17 అగును.। మరియు లేఖనము ఫరోతో ఈలాగు
చెప్పెను –
నేను నీయందు నా బలము చూపుటకును, నా
నామము భూలోకమందంతట ప్రచురమగుట
కును, అందు నిమిత్తమే నిన్ను నియమించితిని.
18 కావున ఆయన ఎవనిని కనికరింప గోరునో వానిని
కనికరించును; ఎవని కఠినపరచ గోరునో వాని కఠిన
19 పరచును.। అట్లయితే ఆయన చిత్తమును ఎదిరించిన
వాడెవడు? ఆయన ఇకను నేరముమోపనేల అని నీవు
20 నాతో చెప్పుదువు.। అవును గాని ఓ మనుష్యుడా,
దేవునికి ఎదురు చెప్పుటకు నీ వెవడవు? నన్నెందు
కీలాగు చేసితివని రూపింపబడినది రూపించినవానితో
21 చెప్పునా?। ఒక ముద్దలోనుండియే యొక ఘటము
ఘనతకును ఒకటి ఘనహీనతకును చేయుటకు
22 మంటిమీద కుమ్మరివానికి అధికారము లేదా?। ఆలాగు
దేవుడు తన ఉగ్రతను అగపరచుటకును, తన
ప్రభావమును చూపుటకును, ఇచ్ఛయించినవాడై,
నాశనమునకు సిద్ధపడి ఉగ్రతాపాత్రమైన ఘటములను
ఆయన బహు దీర్ఘశాంతముతో సహించిన నేమి?।
23 మరియు మహిమ పొందుటకు ఆయన ముందుగా
24 సిద్ధపరచిన కరుణాపాత్ర ఘటములయెడల, అనగా
యూదులలోనుండి మాత్రము కాక, అన్యజనములలో
నుండియు ఆయన పిలిచిన మనయెడల, తన మహి
మైశ్వర్యము కనుపరచవలెననియున్న నేమి?
25 ఆ ప్రకారము –
నా ప్రజలు కానివారికి నా ప్రజలనియు, ప్రియు
రాలు కానిదానికి ప్రియురాలనియు, పేరు
26 పెట్టుదును.। మరియు జరుగునదేమనగా,
మీరు నా ప్రజలు కారని యేచోటను వారితో
చెప్పబడెనో, ఆ చోటనే జీవముగల దేవుని
కుమారులని వారికి పేరుపెట్టబడును
అని హోషేయలో ఆయన చెప్పుచున్నాడు.
27 మరియు (ప్రభువు) తన మాట సమాప్తము చేసి,
క్లుప్తపరచి భూలోకమునందు దానిని నెరవేర్చును గనుక
ఇశ్రాయేలు కుమారుల సంఖ్య సముద్రపు ఇసుకవలె
ఉండినను శేషమే రక్షింపబడునని। యెషయాయు 28
ఇశ్రాయేలును గూర్చి బిగ్గరగా పలుకుచున్నాడు.
మరియు యెషయా ముందు చెప్పినప్రకారము – 29
సైన్యములకు అధిపతియగు (ప్రభువు), మనకు
సంతానము శేషింపచేయకపోయినయెడల
సొదొమవలె నగుదుము, గొమొఱ్ఱాను పోలియుం
దుము.
అట్లయితే మనమేమందుము? నీతిని వెంటాడని 30
అన్యజనులు నీతిని, అనగా విశ్వాసమూలమైన నీతిని 31
పొందిరి; అయితే ఇశ్రాయేలు నీతికారణమైన నియమ
మును వెంటాడినను ఆ నియమమును అందుకొనన
లేదు.। వారెందుకు అందుకొనలేదు? వారు విశ్వాస 32
మూలముగా కాక క్రియల మూలముగానైనట్లు దానిని
వెంటాడిరి.
– ఇదిగో నేను అడ్డురాతిని అడ్డుబండను సీయోనులో 33
స్థాపించుచున్నాను; ఆయనయందు విశ్వాస
ముంచు వాడు సిగ్గుపరచబడడు
అని వ్రాయబడిన ప్రకారము వారు అడ్డురాయి తగిలి,
తొట్రుపడిరి.

## 10

సహోదరులారా, ఇశ్రాయేలీయులు రక్షణపొంద
వలెనని నా హృదయాభిలాషయు, వారి విషయమై
నేను దేవునికి చేయు ప్రార్థనయునై యున్నవి.। వారు 2
దేవునియందు ఆసక్తిగలవారని వారినిగూర్చి
సాక్ష్యమిచ్చుచున్నాను; అయినను వారి ఆసక్తి జ్ఞానాను
సారమైనది కాదు.। ఏలయనగా వారు దేవుని నీతి 3
నెరుగక తమ స్వనీతిని స్థాపింప బూనుకొనుచు దేవుని
నీతికి లోబడలేదు.। విశ్వసించు ప్రతివానికి నీతి 4
కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియై
యున్నాడు.। ధర్మశాస్త్రమూలమగు నీతిని నెర 5
వేర్చువాడు దానివలననే జీవించునని మోషే వ్రాయు
చున్నాడు.। అయితే విశ్వాసమూలమగు నీతి యీలాగు 6
చెప్పుచున్నది – ఎవడు పరలోకములోనికి ఎక్కి 7
పోవును? అనగా క్రీస్తును క్రిందికి తెచ్చుటకు; లేక –
ఎవడు అగాధములోనికి దిగిపోవును? అనగా క్రీస్తును
మృతులలోనుండి పైకి తెచ్చుటకు అని నీవు నీ
హృదయములో అనుకొనవద్దు.। అదేమని చెప్పు 8
చున్నది? – వాక్యము నీయొద్దను, నీ నోటను నీ
హృదయములోను ఉన్నది; అది మేము ప్రకటించు
విశ్వాసవాక్యమే.। అదేమనగా – యేసు ప్రభువని నీ 9
నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయ
నను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల,
నీవు రక్షింపబడుదువు.। ఏలయనగా నీతి కలుగునట్లు 10

[1] మూలభాషలో – పరుగెత్తువాని.

మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ
11 కలుగునట్లు నోటితో ఒప్పుకొనును.। ఏమనగా, ఆయన
యందు విశ్వాసముంచు వాడెవడును సిగ్గుపడడని
12 లేఖనము చెప్పుచున్నది.। యూదుడని గ్రీసు దేశస్థుడని
భేదము లేదు; ఒక్క ప్రభువే అందరికి ప్రభువైయుండి,
తనకు ప్రార్థనచేయు వారందరియెడల కృపచూపుటకు
13 ఐశ్వర్యవంతుడై యున్నాడు.। ఎందుకనగా –

ప్రభువు నామమునుబట్టి ప్రార్థనచేయు వాడెవడో
వాడు రక్షింపబడును.

14 వారు విశ్వసింపనివానికి ఎట్లు ప్రార్థన చేయు
దురు? విననివానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించు
15 వాడు లేకుండ వారెట్లు విందురు?। ప్రకటించువారు
పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు? ఇందు
విషయమై –

ఉత్తమమైనవాటినిగూర్చిన సువార్త ప్రకటించువారి
పాదములెంతో సుందరమైనవి

అని వ్రాయబడి యున్నది

16 అయినను అందరు సువార్తకు లోబడలేదు –

ప్రభువా, మేము తెలియజేసిన సమాచారమెవడు
నమ్మెను

17 అని యెషయా చెప్పుచున్నాడు గదా?। కాగా వినుట
వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన
18 మాటవలన కలుగును.। అయినను నేను చెప్పునదే
మనగా, వారు వినలేదా? విన్నారు గదా?

వారి స్వరము భూలోకమందంతటికిని, వారిమాటలు
భూదిగంతములవరకును బయలువెళ్లెను.

19 మరియు నేను చెప్పునదేమనగా ఇశ్రాయేలునకు
తెలియకుండెనా?

జనము కానివారివలన మీకు రోషము పుట్టించెదను,
అవివేకమైన జనమువలన మీకు ఆగ్రహము
కలుగజేతును.

అని మొదట మోషే చెప్పుచున్నాడు.

20-21 మరియు యెషయా తెగించి

–నన్ను వెదకనివారికి నేను దొరకితిని; నన్ను విచా
రింపనివారికి ప్రత్యక్షమైతిని

అని చెప్పుచున్నాడు. ఇశ్రాయేలు విషయమైతే –

అవిధేయులై యెదురాడు ప్రజలకు నేను దిన
మంతయు నా చేతులు చాచితిని

అని చెప్పుచున్నాడు.

11 ఆలాగైనయెడల నేనడుగునదేమనగా, దేవుడు తన
ప్రజలను విసర్జించెనా? అట్లనరాదు. నేనుకూడ ఇశ్రాయేలీ
యుడను, అబ్రాహాము సంతానమందలి బెన్యామీను
2 గోత్రమునందు పుట్టినవాడను.। తాను ముందెరిగిన
తన ప్రజలను దేవుడు విసర్జింపలేదు. ఏలీయాను
గూర్చిన భాగములో లేఖనము చెప్పునది మీరెరుగరా?

ప్రభువా, వారు నీ ప్రవక్తలను చంపిరి, నీ బలిపీఠము 3
లను పడగొట్టిరి, నేనొక్కడనే మిగిలియున్నాను,
నా ప్రాణము తీయ జూచుచున్నారు

అని ఇశ్రాయేలునకు విరోధముగా దేవుని యెదుట
అతడు వాదించుచున్నాడు.। అయితే దేవోక్తి అతనితో 4
ఏమి చెప్పుచున్నది?

బయలుకు మోకాళ్లూనని యేడువేలమంది పురుషు
లను నేను శేషముగా నుంచుకొనియున్నాను.

ఆలాగుననే అప్పటికాలమందు సయితము కృప 5
యొక్క యేర్పాటుచొప్పున శేషము మిగిలి యున్నది.।
అది కృపచేతనైన యెడల ఇకను క్రియల మూలమైనది 6
కాదు; కానియెడల కృప ఇకను కృప కాకపోవును.।
ఆలాగైన ఏమగును? ఇశ్రాయేలు వెదకునది ఏదో 7
అది వారికి దొరకలేదు, ఏర్పాటు నొందినవారికి అది
దొరికెను; తక్కిన వారు కఠినచిత్తులైరి.। ఇందువిష 8
యమై –

నేటివరకు దేవుడు వారికి నిద్రమత్తుగల మనస్సును,
చూడలేని కన్నులను, వినలేని చెవులను ఇచ్చి
యున్నాడని వ్రాయబడియున్నది.

మరియు – 9

వారి భోజనము వారికి ఉరిగాను, బోనుగాను,
ఆటంకముగాను వారి క్రియలకు ప్రతిఫలము
గాను ఉండును గాక.। వారు చూడకుండునట్లు 10
వారి కన్నులకు చీకటి కమ్మును గాక. వారి వీపును
ఎల్లప్పుడును వంగి పోవునట్లు చేయుము

అని దావీదు చెప్పుచున్నాడు.। కాబట్టి నేనడుగునది 11
ఏమనగా, వారు పడిపోవునట్లుగా తొట్రిల్లిరా? అట్లన
రాదు.। వారికి రోషము పుట్టించుటకై వారి తొట్రుపాటు 12
వలన అన్యజనులకు రక్షణకలిగెను. వారి తొట్రుపాటు
లోకమునకు ఐశ్వర్యమును, వారి క్షీణదశ అన్యజను
లకు ఐశ్వర్యమును అయినయెడల వారి పరిపూర్ణత
యెంత యెక్కువగా ఐశ్వర్యకరమగును!

అన్యజనులగు మీతో నేను మాటలాడుచున్నాను. 13-14
నేను అన్యజనులకు అపొస్తలుడనై యున్నాను గనుక
ఏ విధముననైనను నా రక్తసంబంధులకు రోషము
పుట్టించి, వారిలో కొందరినైనను రక్షింపవలెనని నా
పరిచర్యను ఘనపరచుచున్నాను.। వారిని విసర్జించుట, 15
లోకమును దేవునితో సమాధానపరచుట అయిన
యెడల, వారిని చేర్చుకొనుట యేమగును? మృతులు
సజీవులైనట్టే అగునుగదా?। ముద్దలో మొదటి పిడికెడు 16
పరిశుద్ధమైనదైతే ముద్దంతయు పరిశుద్ధమే; వేరు
పరిశుద్ధమైనదైతే కొమ్మలును పరిశుద్ధములే.। అయితే 17
కొమ్మలలో కొన్ని విరిచివేయబడి, అడవి ఒలీవ
కొమ్మవైయున్న నీవు వాటిమధ్యన అంటుకట్టబడి,
ఒలీవచెట్టు యొక్క సారవంతమైన వేరులో వాటితో

కలిసి పాలు పొందినయెడల, ఆ కొమ్మలపైన నీవు
18 అతిశయింపకుము.। నీవు అతిశయించితివా, వేరు
నిన్ను భరించుచున్నదిగాని నీవు వేరును భరించుట
19 లేదు.। అందుకు – నేను అంటుకట్టబడు నిమిత్తము
కొమ్మలు విరిచి వేయబడినవని నీవు చెప్పుదువు.।
20 మంచిది; వారు అవిశ్వాసమునుబట్టి విరిచివేయబడిరి,
నీవైతే విశ్వాసమునుబట్టి నిలిచియున్నావు; గర్వింపక
21 భయపడుము;। దేవుడు స్వాభావికమైన కొమ్మలను
22 విడిచిపెట్టని యెడల నిన్నును విడిచిపెట్టడు.। కాబట్టి
దేవుని అనుగ్రహమును కాఠిన్యమును అనగా పడి
పోయిన వారిమీద కాఠిన్యమును, నీవు అనుగ్రహ
ప్రాప్తుడవై నిలిచియున్న యెడల నీమీద ఉన్న దేవుని
అనుగ్రహమును చూడుము; అట్లు నిలువని యెడల
23 నీవును నరికివేయబడుదువు.। వారును తమ అవిశ్వాస
ములో నిలువకపోయిన యెడల అంటుకట్టబడుదురు;
దేవుడు వారిని మరల అంటు కట్టుటకు శక్తిగలవాడు.।
24 ఎట్లనగా నీవు స్వాభావికమైన అడవి ఒలీవ చెట్టునుండి
కోయబడి స్వభావవిరుద్ధముగా మంచి ఒలీవ చెట్టున
అంటుకట్టబడినయెడల స్వాభావికమైన కొమ్మలగు
వారు మరి నిశ్చయముగా తమ సొంత ఒలీవచెట్టున
అంటు కట్టబడరా?

25 సహోదరులారా, మీదృష్టికి మీరే బుద్ధిమంతుల
మని అనుకొనకుండునట్లు ఈ మర్మము మీరు
తెలిసికొన గోరుచున్నాను. అదేమనగా, అన్యజనుల
ప్రవేశము సంపూర్ణమగువరకు ఇశ్రాయేలునకు కఠిన
26 మనస్సు కొంతమట్టుకు కలిగెను.। వారు ప్రవేశించు
27 నప్పుడు–

విమోచకుడు సీయోనులోనుండి వచ్చి యాకోబులో
నుండి భక్తిహీనతను తొలగించును; నేను వారి
పాపములను పరిహరించినప్పుడు నావలన
వారికి కలుగు నిబంధన ఇదియే

అని వ్రాయబడినట్టు ఇశ్రాయేలు జనులందరును
రక్షింపబడుదురు.

28 సువార్త విషయమైతే వారు మిమ్మునుబట్టి శత్రు
వులు గాని, యేర్పాటువిషయమైతే పితరులనుబట్టి
29 ప్రియులైయున్నారు.। ఏలయనగా, దేవుడు తన
కృపావరముల విషయములోను, పిలుపు విషయ
30 ములోను పశ్చాత్తాపపడడు.। మీరు గతకాలమందు
31 దేవునికి అవిధేయులైయుండి, యిప్పుడు వారి
అవిధేయతనుబట్టి కరుణింపబడితిరి. అటువలెనే మీ
యెడల చూపబడిన కరుణనుబట్టి వారును ఇప్పుడు
కరుణపొందు నిమిత్తము, ఇప్పుడు వారు అవిధేయులై
32 యున్నారు। అందరియెడల కరుణ చూపవలెనని,
దేవుడు అందరిని అవిధేయతాస్థితిలో మూసివేసి
బంధించియున్నాడు.

ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంతో 33
గంభీరము; ఆయన తీర్పులు శోధింప నెంతో అశక్య
ములు; ఆయన మార్గములెంతో అగమ్యములు.[1]।
ప్రభువు మనస్సును ఎరిగినవాడెవడు? ఆయనకు 34
ఆలోచన చెప్పినవాడెవడు?। ముందుగా ఆయనకిచ్చి, 35
ప్రతిఫలము పొందగలవాడెవడు?। ఆయన మూల 36
మునను ఆయన ద్వారాను ఆయన నిమిత్తమును
సమస్తము కలిగియున్నవి. యుగముల వరకు ఆయ
నకు మహిమ కలుగును గాక. ఆమేన్.

కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి 12
అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను
ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్య
మునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి
సేవ మీకు యుక్తమైనది.। మీరు ఈ లోక[2] మర్యాదను 2
అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును,
సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి
తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట
వలన రూపాంతరము పొందుడి.

తన్నుతాను ఎంచుకొనతగినదానికంటె ఎక్కువగా 3
ఎంచుకొనక, దేవుడు ఒక్కొకనికి విభజించి యిచ్చిన
విశ్వాస పరిమాణప్రకారము, తాను స్వస్థబుద్ధిగల
వాడగుటకై తగినరీతిగా తన్ను ఎంచుకొనవలెనని,
నాకు అనుగ్రహింపబడిన కృపనుబట్టి మీలోనున్న
ప్రతి వానితోను చెప్పుచున్నాను.। ఒక్క శరీరములో 4
మనకు అనేక అవయవములుండినను, ఈ అవ 5
యవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో,
ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీర
ముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవ
ములమై యున్నాము.। మన కనుగ్రహింపబడిన 6
కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగినవారమై 7
యున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరి
మాణముచొప్పున ప్రవచింతము; పరిచర్యయైతే
పరిచర్యలోను,। బోధించువాడైతే బోధించుటలోను, 8
హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పనికలిగి
యుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను,
పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించు
వాడు సంతోషముతోను పని జరిగింపవలెను.। మీ ప్రేమ 9
నిష్కపటమైనదై యుండవలెను. చెడ్డదాని నసహ్యిం
చుకొని మంచిదానిని హత్తుకొని యుండుడి.। సహోదర 10
ప్రేమ విషయములో ఒకనియందొకడు అనురాగము
గలవారై, ఘనతవిషయములో ఒకని నొకడు గొప్పగా

[1] మూలభాషలో – అడుగుజాడలు పట్టనశక్యములు. [2] లేక, ఈ యుగ.

11 ఎంచుకొనుడి.। ఆసక్తి విషయములో మాంద్యులు
కాక, ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవిం
12 చుడి.। నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు
ఓర్పుగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగి
13 యుండుడి.। పరిశుద్ధుల అవసరములలో పాలు
పొందుచు, శ్రద్ధగా ఆతిథ్యము ఇచ్చుచుండుడి.।
14 మిమ్మును హింసించువారిని దీవించుడి; దీవించుడి
15 గాని శపింపవద్దు.। సంతోషించు వారితో సంతోషిం
16 చుడి;। ఏడ్చువారితో ఏడువుడి; ఒకనితో నొకడు
మనస్సుకలిసి యుండుడి. హెచ్చు వాటియందు
మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి.
17 మీకు మీరే బుద్ధిమంతులమని అనుకొనవద్దు.। కీడుకు
ప్రతి కీడెవనికిని చేయవద్దు; మనుష్యులందరి దృష్టికి
యోగ్యమైనవాటినిగూర్చి[1] ఆలోచన కలిగి యుండుడి.।
18 శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యు
19 లతో సమాధానముగా ఉండుడి.। ప్రియులారా, మీకు
మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి–
పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలము నిత్తును అని
ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది.।
20 కాబట్టి, నీ శత్రువు ఆకలిగొనియుంటే అతనికి భోజనము
పెట్టుము, దప్పిగొనియుంటే దాహమిమ్ము; ఆలాగు
చేయుటవలన అతని తలమీద నిప్పులు కుప్పగా
21 పోయుదువు.। కీడువలన జయింపబడక, మేలుచేత
కీడును జయించుము.

13 ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవ
లెను; ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి
ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవుని
2 వలననే నియమింపబడి యున్నవి.। కాబట్టి అధికార
మును ఎదిరించువాడు దేవుని నియమమును ఎది
రించుచున్నాడు; ఎదిరించువారు తమమీదికి తామే
3 శిక్ష తెచ్చుకొందురు.। ప్రభుత్వము చేయువారు చెడ్డ
4 కార్యములకేగాని మంచి కార్యములకు భయంకరులు
కారు; నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని
పరిచారకులు; వారికి భయపడక ఉండ కోరితివా,
మేలు చేయుము, అప్పుడు వారిచేత మెప్పు పొందు
దువు. నీవు చెడ్డది చేసినయెడల భయపడుము, వారు
ఊరకయే ఖడ్గము ధరింపరు; కీడు చేయువానిమీద
ఆగ్రహము చూపుటకై వారు ప్రతికారము చేయు
5 దేవుని పరిచారకులు.। కాబట్టి ఆగ్రహభయమునుబట్టి
మాత్రము కాక మనస్సాక్షిని బట్టియు లోబడియుండుట
6 ఆవశ్యకము.। ఏలయనగా వారు దేవుని సేవకులై
యుండి యెల్లప్పుడు ఈ సేవయందే పని కలిగి
7 యుందురు.। ఇందుకే గదా మీరు పన్నుకూడ చెల్లించు
చున్నారు? కాబట్టి యెవనికి పన్నో వానికి పన్నును,
ఎవనికి సుంకమో వానికి సుంకమును చెల్లించుడి.
ఎవనియెడల భయముండవలెనో వానియెడల భయ
మును, ఎవనియెడల సన్మానముండవలెనో వాని
యెడల సన్మానమును కలిగియుండి, అందరికిని వారి
వారి ఋణములను తీర్చుడి.

ఒకని నొకడు ప్రేమించుట విషయములో తప్పమ 8
రేమియు ఎవనికిని అచ్చియుండవద్దు. పొరుగువానిని
ప్రేమించువాడే ధర్మశాస్త్రము నెరవేర్చినవాడు.।
ఏలాగనగా వ్యభిచరింపవద్దు, నరహత్య చేయవద్దు, 9
దొంగిలవద్దు, ఆశింపవద్దు, అనునవియు, మరి ఏ
ఆజ్ఞయైన ఉన్నయెడల అదియు నిన్నువలె నీ పొరుగు
వాని ప్రేమింపవలెనను వాక్యములో సంక్షేపముగా
ఇమిడియున్నవి.। ప్రేమ పొరుగువానికి కీడు చేయదు 10
గనుక ప్రేమకలిగి యుండుట ధర్మశాస్త్రమును నెర
వేర్చుటయే.

మరియు మీరు కాలమునెరిగి, నిద్రమేలుకొను 11
వేళయైనదని తెలిసికొని, ఆలాగు చేయుడి. మనము
విశ్వాసులమైనప్పటికంటె ఇప్పుడు, రక్షణ మనకు
మరి సమీపముగా ఉన్నది.। రాత్రి చాల గడచి పగలు 12
సమీపముగా ఉన్నది గనుక మనము అంధకార క్రియ
లను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు
ధరించు కొందము.। అల్లరితోకూడిన ఆటపాటలైనను 13
మత్తయినను లేకయు, కామవిలాసములైనను పోకిరి
చేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను
లేకయు, పగటియందు నడుచుకొన్నట్టు మర్యాదగా
నడుచుకొందము.। మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును 14
ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు
శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి.

విశ్వాసము విషయమై బలహీనుడైనవానిని 14
చేర్చుకొనుడి, అయినను సంశయములను తీర్చుటకు
వాదములను పెట్టుకొనవద్దు। ఒకడు సమస్తమును 2
తినవచ్చునని నమ్ముచున్నాడు, మరియొకడు బలహీ
నుడై యుండి, కూరగాయలనే తినుచున్నాడు.।
తినువాడు తిననివాని తృణీకరింపకూడదు, తిననివాడు 3
తినువానికి తీర్పు తీర్చకూడదు; ఏలయనగా దేవు
డతనిని చేర్చుకొనెను.। పరుని సేవకునికి తీర్పు 4
తీర్చుటకు నీ వెవడవు? అతడు నిలిచియుండుట
యైనను పడియుండుటయైనను అతని సొంత
యజమానుని పనియే; అతడు నిలుచును, ప్రభువు
అతనిని నిలువబెట్టుటకు శక్తి గలవాడు.। ఒకడు ఒక 5
దినముకంటె మరియొక దినము మంచి దినమని
యెంచుచున్నాడు; మరియొకడు ప్రతి దినమును

[1] లేక, మేలైనవాటిని.

సమానముగా ఎంచుచున్నాడు; ప్రతివాడు తనమట్టుకు
6 తానే తన మనస్సులో రూఢిపరచు కొనవలెను.। దిన
మును లక్ష్యపెట్టువాడు ప్రభువు కోసమే లక్ష్యపెట్టు
చున్నాడు; తినువాడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు
చెల్లించుచున్నాడు గనుక ప్రభువు కోసమే తిను
చున్నాడు, తిననివాడు ప్రభువు కోసము తినుటమాని,
దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడు.।
7 మనలో ఎవడును తన కోసమే బ్రదుకడు, ఎవడును
8 తన కోసమే చనిపోడు.। మనము బ్రదికినను ప్రభువు
కోసమే బ్రదుకుచున్నాము; చనిపోయినను ప్రభువు
కోసమే చనిపోవుచున్నాము. కాబట్టి మనము బ్రదికి
నను చనిపోయినను ప్రభువువారమై యున్నాము.।
9 తాను మృతులకును సజీవులకును ప్రభువై యుండు
టకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల
10 బ్రదికెను.। అయితే నీవు నీ సహోదరునికి తీర్పు
తీర్చనేల? నీ సహోదరుని నిరాకరింపనేల? మనమంద
రము దేవుని న్యాయపీఠము ఎదుట నిలుతుము.
11 నా తోడు, ప్రతి మోకాలును నా యెదుట వంగును,
12 ప్రతి నాలుకయు దేవుని స్తుతించును అని
ప్రభువు చెప్పుచున్నాడు
అని వ్రాయబడియున్నది గనుక మనలో ప్రతివాడును
తన్నుగురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను.
13 కాగా మనమికమీదట ఒకనికొకడు తీర్పు తీర్చ
కుందము. ఇదియుగాక, సహోదరునికి అడ్డమైనను
ఆటంకమైనను కలుగజేయకుందుమని మీరు నిశ్చ
14 యించు కొనుడి.। సహజముగా ఏదియు నిషిద్ధము
కాదని నేను ప్రభువైన యేసునందు ఎరిగి రూఢిగా
నమ్ముచున్నాను. అయితే ఏదైనను నిషిద్ధమని
15 యెంచుకొనువానికి అది నిషిద్ధమే.। నీ సహోదరుడు
నీ భోజన మూలముగా దుఃఖించినయెడల నీవికను
ప్రేమ కలిగి నడుచుకొను వాడవు కావు. ఎవనికొరకు
క్రీస్తు చనిపోయెనో వానిని నీ భోజనముచేత పాడు
16 చేయకుము.। మీకున్న మేలైనది దూషణపాలు
17 కానియ్యకుడి.। దేవుని రాజ్యము భోజనమును
పానమును కాదు గాని, నీతియు సమాధానమును
18 పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది.। ఈ
విషయమందు క్రీస్తునకు దాసుడైనవాడు దేవునికి
ఇష్టుడును మనుష్యుల దృష్టికి యోగ్యుడునై
19 యున్నాడు.। కాబట్టి సమాధానమును, పరస్పర
క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో
20 అనుసరింతము.[1]। భోజనము నిమిత్తము దేవుని పనిని
పాడుచేయకుడి; సమస్త పదార్థములు పవిత్రములే
గాని అనుమానముతో తినువానికి అది దోషము.।
మాంసము తినుట గాని, ద్రాక్షారసము త్రాగుటగాని, 21
నీ సహోదరుని కడ్డము కలుగజేయునది మరేదియు
గాని, మానివేయుట మంచిది.। నీకున్న విశ్వాసము 22
దేవుని యెదుట నీమట్టుకు నీవే యుంచుకొనుము;
తాను సమ్మతించిన విషయములో తనకుతానే తీర్పు
తీర్చుకొననివాడు ధన్యుడు.। అనుమానించువాడు 23
తినినయెడల విశ్వాసము లేకుండ తినును, గనుక దోషి
యని తీర్పునొందును. విశ్వాసమూలము కానిది ఏదో
అది పాపము.

15 కాగా బలవంతులమైన మనము, మనలను మనమే
సంతోషపరచుకొనక, బలహీనుల దౌర్బల్యములను
భరించుటకు బద్ధులమై యున్నాము.। తన పొరుగు 2
వానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మనలో ప్రతివాడును
మేలైన దానియందు అతనిని సంతోషపరచవలెను.।
క్రీస్తుకూడ తన్ను తాను సంతోషపరచుకొనలేదు గాని – 3
నిన్ను నిందించువారి నిందలు నామీద పడెను.
అని వ్రాయబడియున్నట్లు ఆయనకు సంభవించెను.।
ఏలయనగా ఓర్పువలనను, లేఖనములవలని ఆద 4
రణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు
వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము
వ్రాయబడియున్నవి.। మీరేకభావము గలవారై యేక 5
గ్రీవముగా[2] మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియగు 6
దేవుని మహిమ పరచు నిమిత్తము, క్రీస్తుయేసు
చిత్తప్రకారము ఒకనితో నొకడు మనస్సు కలిసినవారై
యుండునట్లు ఓర్పునకును ఆదరణకును కర్తయగు
దేవుడు మీకు అనుగ్రహించును గాక.। కాబట్టి క్రీస్తు 7
మిమ్మును[3] చేర్చుకొనిన ప్రకారము దేవునికి మహిమ
కలుగునట్లు మీరును ఒకనినొకడు చేర్చుకొనుడి.। నేను 8
చెప్పునదేమనగా, పితరులకు చేయబడిన వాగ్దానముల 9
విషయములో దేవుడు సత్యవంతుడని స్థాపించుట
కును, అన్యజనులు ఆయన కనికరమును గూర్చి
దేవుని మహిమపరచుటకును క్రీస్తు సున్నతి[4] గలవారికి
పరిచారకుడాయెను. అందు విషయమై –
ఈ హేతువుచేతను అన్యజనులలో నేను నిన్ను
స్తుతింతును; నీ నామసంకీర్తనము చేయుదును
అని వ్రాయబడియున్నది.
మరియు 10
అన్యజనులారా, ఆయన ప్రజలతో సంతోషించుడి
అనియు
మరియు 11
సమస్త అన్యజనులారా, ప్రభువును స్తుతించుడి
సకల ప్రజలు ఆయనను కొనియాడుదురు గాక
అనియు చెప్పియున్నది.

[1] మూలభాషలో – వెంటాడుదము. [2] మూలభాషలో – ఒక్క నోటితో [3] కొన్ని ప్రాచీన ప్రతులలో – మనలను అని పాఠాంతరము.
[4] సున్నతియొక్క.

12 మరియు యెషయా యీలాగు చెప్పుచున్నాడు–
యెష్షయిలోనుండి వేరు చిగురు, అనగా అన్య జనుల
నేలుటకు లేచువాడు వచ్చును; ఆయనయందు
అన్యజనులు నిరీక్షణ యుంచుదురు.
13 కాగా మీరు పరిశుద్ధాత్మశక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ
గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము
ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను
మిమ్మును నింపునుగాక.
14 నా సహోదరులారా, మీరు కేవలము మంచివా
రును, సమస్త జ్ఞానసంపూర్ణులును, ఒకరికి ఒకరు బుద్ధి
చెప్ప సమర్థులునై యున్నారని నామట్టుకు నేనును
15 మిమ్మును గూర్చి రూఢిగా నమ్ముచున్నాను.। అయి
16 నను అన్యజనులు అను అర్పణ పరిశుద్ధాత్మవలన
పరిశుద్ధపరచబడి ప్రీతికరమగునట్లు, నేను సువార్త
విషయమై యాజక ధర్మము జరిగించుచు, దేవుని
చేత నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి, అన్య
జనులనిమిత్తము యేసుక్రీస్తు పరిచారకుడనైతిని. ఇది
హేతువు చేసికొని మీకు జ్ఞాపకము చేయవలెనని
యుండి యెక్కువ ధైర్యము కలిగి సంక్షేపముగా మీకు
17 వ్రాయుచున్నాను.। కాగా, క్రీస్తుయేసునుబట్టి దేవుని
విషయమైన సంగతులలో నాకు అతిశయకారణము
18 కలదు.। ఏలాగనగా అన్యజనులు విధేయులగునట్లు,
19 వాక్యముచేతను, క్రియచేతను, గురుతుల బలము
చేతను, మహత్కార్యముల బలముచేతను, పరిశుద్ధాత్మ
బలముచేతను క్రీస్తు నా ద్వారా చేయించిన వాటిని
గూర్చియే గాని మరి దేనినిగూర్చియు మాటలాడ
తెగింపను. కాబట్టి యెరూషలేము మొదలుకొని
చుట్టుపట్లనున్న ప్రదేశములందు ఇల్లూరికు ప్రాంతము
వరకు క్రీస్తు సువార్తను పూర్ణముగా ప్రకటించి
20 యున్నాను.। నేనైతే మరియొకని పునాదిమీద కట్ట
21 కుండు నిమిత్తము
ఆయననుగూర్చిన సమాచారమెవరికి తెలియ
జేయబడలేదో వారు చూతురనియు, వినని
వారు గ్రహింతురనియు,
వ్రాయబడిన ప్రకారము క్రీస్తు నామమెరుగని చోట్లను
సువార్తను ప్రకటింపవలెనని మిక్కిలి ఆశగలవాడనై
యుండి ఆలాగున ప్రకటించితిని.
22 ఈ హేతవుచేతను మీయొద్దకు రాకుండ నాకు
23 అనేక పర్యాయములు ఆటంకము కలిగెను.। ఇప్పుడైతే
24 ఈ ప్రదేశములలో నేనిక సంచరింపవలసిన భాగము
లేదు గనుక, అనేక సంవత్సరములనుండి మీయొద్దకు
రావలెనని మిక్కిలి అపేక్షకలిగి, నేను స్పెయినను
దేశమునకు వెళ్లునప్పుడు మార్గములో మిమ్మును
చూచి, మొదట మీ సహవాసమువలన కొంత మట్టుకు
సంతృప్తిపొంది, మీచేత అక్కడికి సాగనంపబడుదునని
నిరీక్షించుచున్నాను.। అయితే ఇప్పుడు పరిశుద్ధుల 25
కొరకు పరిచర్యచేయుచు యెరూషలేమునకు వెళ్లు
చున్నాను.। ఏలయనగా యెరూషలేములో ఉన్న 26
పరిశుద్ధులలో బీదలైన వారి నిమిత్తము మాసిదోనియ
వారును అకయవారును కొంత సొమ్ము చందా వేయ
నిష్టపడిరి.। అవును వారిష్టపడి దానిని చేసిరి; వారు 27
వీరికి ఋణస్థులు; ఎట్లనగా అన్యజనులు వీరి ఆత్మ
సంబంధమైన విషయములలో పాలివారై యున్నారు
గనుక శరీరసంబంధమైన విషయములలో వీరికి సహా
యముచేయ బద్ధులై యున్నారు.। ఈ పనిని ముగించి 28
యీ ఫలమును వారికప్పగించి,[1] నేను, మీ పట్టణము
మీదుగా స్పెయినునకు ప్రయాణము చేతును.। నేను 29
మీయొద్దకు వచ్చునప్పుడు, క్రీస్తుయొక్క ఆశీర్వాద[2]
సంపూర్ణముతో వత్తునని యెరుగుదును.
సహోదరులారా, నేను యూదయలోనున్న అవిధే 30
యుల చేతులలోనుండి తప్పింపబడి యెరూషలే 32
ములో చేయవలసియున్న యీ పరిచర్య పరిశుద్ధు
లకు ప్రీతికర మగునట్లును, నేను దేవుని చిత్తమువలన
సంతోషముతో మీయొద్దకు వచ్చి, మీతో కలిసి విశ్రాంతి
పొందునట్లును, మీరు నాకొరకు దేవునికి చేయు
ప్రార్థనలయందు నాతో కలిసి పోరాడవలెనని, మన
ప్రభువైన యేసు క్రీస్తును బట్టియు, ఆత్మవలని ప్రేమను
బట్టియు మిమ్మును బతిమాలు కొనుచున్నాను.।
సమాధానకర్తయగు దేవుడు మీకందరికి తోడై యుండును 33
గాక. ఆమేన్.

16 కెంక్రేయలో ఉన్న సంఘపరిచారకురాలగు ఫీబే
అను మన సహోదరిని, పరిశుద్ధులకు తగినట్టుగా
ప్రభువునందు చేర్చుకొని,। ఆమెకు మీవలన కావలసి 2
నది ఏదైన ఉన్నయెడల సహాయము చేయవలెనని
ఆమెనుగూర్చి మీకు సిఫారసు చేయుచున్నాను; ఆమె
అనేకులకును నాకును సహాయురాలై యుండెను.
క్రీస్తు యేసునందు నా జతపనివారైన ప్రిస్కిల్లకును, 3
అకులకును నా వందనములు చెప్పుడి.। వారు నా 4
ప్రాణముకొరకు తమ ప్రాణములను ఇచ్చుటకైనను
తెగించిరి. మరియు, వారి యింట ఉన్న సంఘమున
కును వందనములు చెప్పుడి; నేను మాత్రము కాదు
అన్యజనులలోని సంఘములవారందరు వీరికి కృత
జ్ఞులై యున్నారు.। ఆసియలో క్రీస్తుకు ప్రథమఫలమై 5
యున్న నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు.।
మీకొరకు బహుగా ప్రయాసపడిన మరియకు వందన 6
ములు.। నాకు బంధువులును నా తోడి ఖైదీలునైన 7

[1] మూలభాషలో–ముద్రవేసి. [2] సువార్తాశీర్వాదముతో.

అంద్రొనీకుకును, యూనీయకును వందనములు; వీరు
అపొస్తలులలో ప్రసిద్ధి కెక్కినవారై, నాకంటె ముందుగా
8 క్రీస్తునందున్నవారు.। ప్రభువునందు నాకు ప్రియుడగు
9 అంప్లీయతునకు వందనములు.। క్రీస్తునందు మన జత
పనివాడగు ఊర్బానుకును నా ప్రియుడగు స్టాకునకును
10 వందనములు.। క్రీస్తునందు యోగ్యుడైన అపెల్లెకు
వందనములు. అరిస్టొబూలు ఇంటివారికి వందనములు.।
11 నా బంధువుడగు హెరోదియోనుకు వందనములు.
నార్కిస్సు ఇంటి వారిలో ప్రభువునందున్న వారికి
12 వందనములు.। ప్రభువునందు ప్రయాసపడు త్రుపైనా
కును త్రుఫోసాకును వందనములు. ప్రియురాలగు
పెర్సిసునకు వందనములు; ఆమె ప్రభువునందు బహుగా
13 ప్రయాసపడెను.। ప్రభువునందు ఏర్పరచబడిన రూఫు
నకు వందనములు; అతని తల్లికి వందనములు; ఆమె
14 నాకును తల్లి.। అసుంక్రితుకును, ప్లెగోనుకును, హెర్మే
కును, పత్రొబకును, హెర్మాకును వారితో కూడనున్న
15 సహోదరులకును వందనములు.। పిలొలొగుకును,
యూలియాకును, నేరియకును, అతని సహోదరికిని,
ఒలుంపాకును వారితోకూడ ఉన్న పరిశుద్ధులకందరికిని
16 వందనములు.। పవిత్రమైన ముద్దుపెట్టుకొని యొకని
కొకడు వందనములు చేయుడి. క్రీస్తుసంఘము
లన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి.
17 సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతి
రేకముగా భేదములను ఆటంకములను కలుగజేయు
వారిని కనిపెట్టియుండుడని మిమ్మును బతిమాలు
18 కొనుచున్నాను. వారిలోనుండి తొలగిపోవుడి.। అట్టి
వారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే
దాసులు; వారు ఇంపైన మాటలవలనను ఇచ్చకముల
వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చు
దురు.। మీ విధేయత అందరికిని ప్రచురమైనది గనుక 19
మిమ్మునుగూర్చి సంతోషించుచున్నాను. మీరు మేలు
విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటు
లునై యుండవలెనని కోరుచున్నాను.। సమాధాన కర్త 20
యగు దేవుడు సాతానును మీ కాళ్లక్రింద శీఘ్రముగా
చితుక త్రొక్కించును.

మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడై
యుండును గాక.

నా జతపనివాడగు తిమోతి నా బంధువులగు 21
లూకియ యాసోను, సోసిపత్రు అనువారును మీకు
వందనములు చెప్పుచున్నారు.। ఈ పత్రిక వ్రాసిన 22
తెర్తియు అను నేను ప్రభువునందు మీకు వందనములు
చేయుచున్నాను.। నాకును యావత్సంఘమునకును 23
ఆతిథ్యమిచ్చు గాయియు మీకు వందనములు చెప్పు
చున్నాడు. ఈ పట్టణపు ఖజానాదారుడగు ఎరస్తును
సహోదరుడగు క్వర్తును మీకు వందనములు చెప్పు
చున్నారు.

మన ప్రభువైన యేసు క్రీస్తు కృప మీకు తోడై 24
యుండును గాక.

సమస్తమైన అన్యజనులు విశ్వాసమునకు విధే 25
యులగునట్లు, అనాదినుండి రహస్యముగా ఉంచబడి 27
యిప్పుడు ప్రత్యక్షపరచబడిన మర్మము, నిత్యదేవుని
ఆజ్ఞప్రకారము ప్రవక్తల లేఖనములద్వారా వారికి
తెలుపబడి యున్నది. ఈ మర్మమును అనుసరించి
యున్న నా సువార్త ప్రకారముగాను, యేసు క్రీస్తును
గూర్చిన ప్రకటన ప్రకారముగాను, మిమ్మును స్థిరపర
చుటకు శక్తిమంతుడును అద్వితీయ జ్ఞానవంతుడు
నైన దేవునికి, యేసుక్రీస్తుద్వారా, నిరంతరము మహిమ
కలుగునుగాక. ఆమేన్.